
దూలపల్లి రామాలయంలో సీతారాముల విగ్రహాలతో వస్తున్న వేద పండితులు, కలశాలతో రామాలయం కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ


జీడిమెట్లలో శ్రీరాముడి పట్టాభిషేకం నృత్యరూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు


హనుమంతుడి వేషధారణతో ఉన్న భక్తుడితో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

అంతా రామమయం

- ఆలయాల్లో పూజలు, వీధుల్లో ర్యాలీలు
- స్వీట్లు, ప్రసాదాల పంపిణీ
- ప్రత్యేక తెరలపై బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వీక్షణ

శేరిలింగంపల్లి/ కూకట్‌పల్లి / కుత్బుల్లాపూర్ / జోన్ బృందం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు రామనామంతో మార్మోగాయి. రామాలయాలు, హనుమంతుడి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు బారులుదీరారు. ఆలయ కమిటీ సభ్యులు పలు ఆలయాల వద్ద అన్నదానం, ప్రసాదాలు, స్వీట్లు పంపిణీ చేశారు. రహదారుల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రత్యేక తెరలు, ఎల్‌ఈడీలు ఏర్పాటు చేసి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని తిలకించారు.


హఫీజ్‌పేట డివిజన్ ప్రకాశ్‌నగర్‌లో సీతారాముల ఆలయంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, స్థానికులు


కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో శ్రీరామ శోభాయాత్రలో టీం ఫ్రీక్స్ యువత


రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో అంజయ్యనగర్ నుంచి శోభాయాత్ర నిర్వహిస్తున్న సంఘం ప్రతినిధులు


మూసాపేట డివిజన్‌లో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్


షాపూర్‌నగర్‌లో రామభక్తులతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


నిజాంపేట్ రామాంజనేయ ఆలయంలో కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


జీడిమెట్ల ఆలయంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి


కూకట్‌పల్లిలోని రామాలయంలో మహిళలు


నిజాంపేట్ అభయాంజనేయస్వామి ఆలయంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, సీఐ ఉపేందర్, పలువురు నాయకులు


ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో వీరాంజనేయ స్వామి ఆలయంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్, స్థానిక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు


కనకదుర్గా ఆలయంలో రాముని చిత్రపటం వద్ద మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుష్పారెడ్డి, తదితరులు


కుత్బుల్లాపూర్‌లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి


బాలానగర్ రాజు కాలనీ వైకుంఠ రామాలయం పక్కనే ఆలయ అభివృద్ధికి భూమి పూజ చేస్తున్న ఆలయ చైర్మన్ గన్ను తిరుపతయ్య గుప్తా దంపతులు


బాలానగర్ విలేజ్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావుకు ప్రసాదాన్ని అందజేస్తున్న సమంత్‌గౌడ్, కిరణ్


లింగంపల్లి రామాలయంలో అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్


సీతారాములకు పూజలు చేస్తున్న టీఎన్‌జీఓ కాలనీ శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు


గచ్చిబౌలిగోపన్‌పల్లిలో హనుమాన్ ఆలయంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, తదితరులు


నిజాం కాలేజీ గ్రౌండ్‌లో ఎంపీ డా. లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి


సుభాష్‌నగర్ డివిజన్‌లో రామాలయంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి


కేపీహెచ్‌బీకాలనీ ఐదోరోడ్డులోని రామాలయంలో ప్రత్యేక తెరపై విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తిలకిస్తున్న ప్రజలు


అయోధ్యలో నిర్వహిస్తున్న పూజలను ప్రత్యేక తెరపై తిలకిస్తున్న భక్తులు


కొంపల్లి జయభేరిలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, నాయకులు


బాలానగర్ వినాయకనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


ఫతేనగర్ డివిజన్ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్


సంజయ్‌గాంధీనగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, తదితరులు


రాయదుర్గంలో రాములవారి పూజలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

ప్రజలు సుఖశాంతులతో ఉంటారు..

- చిత్తారమ్మ జాతరలో భవిష్యవాణి వినిపించిన రాజేష్


భవిష్యవాణి వినిపిస్తున్న అమ్మవారు ఆవహించిన రాజేష్

షాపూర్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉంటారని చిత్తారమ్మ జాతరలో రాజేష్ భవిష్యవాణి(రంగం) వినిపించారు. గాజులరామారం చిత్తారమ్మ జాతరలో భాగంగా సోమవారం భవిష్యవాణి వినేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. 'ఈ సంవత్సరం వర్షాలు విస్తారంగా కురుస్తాయి. నన్ను నమ్ముకొన్న భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కాపాడతాను. నన్ను నమ్ముకొన్న భక్తులకు అష్టైశ్వరాలు ప్రసాదిస్తాను. పంటలు బాగా పండి రైతులు, కులవృత్తుల వారు ఆనందంతో ఉంటారు. నిష్ఠతో కోరి మొక్కుకున్న భక్తుల మొక్కులు తీరుస్తాను' అంటూ భవిష్యవాణి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాల్‌రాజ్, డైరెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో డ్యాన్స్‌చేస్తూ భక్తుడి మృతి

జీడిమెట్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మ జాతరలో అపశృతి చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఆలయ ప్రాంగణంలో డ్యాన్స్ చేస్తున్న ఓ భక్తుడు గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. స్థానికులు, పోలీసులు బాధితుడిని 108లో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు డాక్టర్‌లు నిర్ధారించారు. గాజులరామారం గ్రామానికి చెందిన రాముగౌడ్(45) ఆటోడ్రైవర్. సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో మద్యం మత్తులో ఆలయ ప్రాంగాణంలో డప్పు చప్పుళ్లకు డ్యాన్స్ చేస్తుండగా కుప్పకూలాడు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. జీడిమెట్ల సీఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'పీజేఆర్ స్టేడియంలో సమస్యలు పరిష్కరించండి'

చందానగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలోని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూగల రఘునందన్‌రెడ్డి ఉపకమిషనర్ వంశీకృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్టేడియంలో వాష్‌రూంలు సరిగాలేవని, స్టేడియంలో ప్రైవేటు కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కృష్ణారావు


జీహెచ్‌ఎంసీ చీఫ్ సిటీప్లానర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని నాలాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్, చీఫ్‌సిటీ ప్లానర్, మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా ఐడీఎల్ చెరువు నుంచి బస్‌డిపోవరకు ఉన్న నాలాకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టి పరిసర ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న వరదనీటి సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ముళ్లకత్వ చెరువు నుంచి కాముని చెరువు, మైసమ్మ చెరువు వరకు వెళ్లే నాలాకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని, ఫతేనగర్‌లోని ప్రభాకర్‌రెడ్డినగర్ మీదుగా వెళ్లే నాలాను విస్తరించాలని కోరారు. ఇకపోతే నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో శంకుస్థాపనలు చేసిన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

'అందరి సహకారంతోనే విజయం'

కుత్బుల్లాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కృతజ్ఞతలు తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే చేపట్టిన కృతజ్ఞత యాత్ర 10వ రోజు కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి దత్తాత్రేయ నగర్‌లో కొనసాగింది. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన అయోధ్య రాముడి చిత్రపటానికి పూలమాల వేసి, స్థానిక శ్రీపోచమ్మ చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమేష్‌యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో...

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2లో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ శ్మశాన వాటికను చింతల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, చింతల్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు సజ్జు పాపన్న, కార్యదర్శి సంజీవ్ కుమార్, చైర్మన్ విజయ భాస్కర్, సత్యనారాయణ, శౌరి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


గవర్నర్ తమిళిసైకి చెక్కు అందజేస్తున్న హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్

తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం

అఫ్జల్‌గంజ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ రూ.34,16,750 విరాళాలు అందించారు. ఈ చెక్‌ను సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్ కుమార్, డీజీఎం జితేంద్ర కుమార్ శర్మ, లెఫ్టినెంట్ క్యాడర్ అత్యుల ఆనంద్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్ మాట్లాడుతూ... సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తాము ఈ విరాళాన్ని యుద్ధ వీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి అందజేశామన్నారు.

31న తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహం ఆవిష్కరణ

గచ్చిబౌలి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా గాయకుడు గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ కంచె ఐలయ్య డిమాండ్ చేశారు. గద్దర్ జయంతిని పురస్కరించుకుని గద్దర్ గళం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న తెల్లాపూర్ గ్రామంలో గద్దర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కంచె ఐలయ్య మాట్లాడుతూ గద్దర్ పాట ద్వారా పోషించిన పాత్ర అద్వితీయమైనదని, అలాంటి కళాకారుడిని ప్రభుత్వం గుర్తించాలన్నారు. గద్దర్ గళం ఆర్గనైజేషన్ ప్రతినిధి సత్తయ్య మాట్లాడుతూ గద్దర్‌కు తెల్లాపూర్ గ్రామంతో ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడ జరిగిన భూ పోరాటాల్లో ఆయన పాల్గొన్నారని గుర్తుచేశారు. విగ్రహావిష్కరణకు మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర నర్సింహ, కంచె ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, గద్దర్ కుమార్తె వెన్నెల, నాయకుడు సోమిరెడ్డి హాజరవుతారని తెలిపారు.

జూనియర్ నేవీ కేటగిరిలో ధీరజ్‌కు బంగారు పతకం


ధీరజ్‌ను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

నిజాంపేట్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాలకు చెందిన ఎన్.ధీరజ్‌కు జూనియర్ నేవీ కేటగిరిలో బంగారు పతకాన్ని ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ ఢిల్లీ ప్రకటించింది. ధీరజ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించి గణతంత్ర దినోత్సవం కవాత్‌లో మూడు లక్షల మంది కేడెట్స్‌తో పోటీపడి ఉత్తమ కేడెట్‌గా నిలిచాడు. ఈ నెల 28న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా బంగారు పతకంతోపాటు సర్టిఫికెట్‌ను ధీరజ్‌కు ప్రదానం చేస్తారని స్కూల్ డైరెక్టర్ విజయరాణి తెలిపారు. ధీరజ్ జేడీ నేవీ విభాగంలో ఐజీసీ పీఆర్‌డీ మొదటి, పీఆర్‌డీ రెండో, పీఆర్‌డీ మూడులో బంగారు పతకాలు సాధించారన్నారు. ధీరజ్‌ను స్కూల్ మేనేజ్‌మెంట్ అభినందించింది

సౌత్‌జోన్ టీటీ టోర్నమెంట్‌కు క్రీడాకారుల ఎంపిక

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సౌత్‌జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు యూనివర్సిటీ తరఫున క్రీడాకారులను అధికారులు ఎంపిక చేశారు. సోమవారం జేఎన్‌టీయూ ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్‌కు వర్సిటీ అనుబంధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో చెన్నైలోని అంబేడ్కర్ లా యూనివర్సిటీలో జరగనున్న సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొంటారని స్పోర్ట్స్ సెక్రటరీ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్ తెలిపారు.